www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం 17 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 260 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## నేడు గాంధీ భవన్ లో ఓబీసీ సమావేశం

- ముఖ్య అథిగా జాతీయ ఓబీసీ అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్
- హైదరాబాద్ కు వచ్చిన ఆయన ను మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పొన్నం, బీసీ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీకాంత్ గౌడ్ లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16:** సోమవారం నాడు గాంధీ భవన్ లో జరుగనున్న కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరు అయ్యిం దుకు నగరానికి వచ్చిన కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు. టిపిసిసి ఓబీసీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో (సోమ వారం)ఫిబ్రవరి 2025 గాంధీభవన్ లో జరగనున్న సమావేశానికి హాజరు కావడానికై హైదరాబాద్ కు జాతీయ ఓబీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ వచ్చారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు భారీగా కార్యక్రమంను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు, అయితే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సమావేశం విజయ వంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.




# పెద్దగట్టు జాతర సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు

- సీఎం రేవంత్ రెడ్డి

**పెద్ద గట్టు జాతర రాష్ట్రంలోనే అతి పెద్ద రెండో జాతర**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16:** రాష్ట్రంలో రెండో అతి పెద్ద జాతర 'పెద్దగట్టు జాతర' ప్రారంభమైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భక్తులందరికీ ఆదివారం నాడు శుభాభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లిలో గొప్ప ఆధ్యాత్మిక వెలుగులు నింపే పెద్దగట్టు లింగమంతులస్వామి వారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిప్రార్థించారు. ఈ జాతర లో పాల్గొనే భక్తులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని



సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు, అలాగే ఈ జాతర లో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారని తెలిపారు, అలాగే ఈ పెద్దగట్టు జాతర ఈనెల




16 నుంచి 20 వరకు జరగనున్న జాతర నేపథ్యంలో ఈ జాతర 15 రోజుల ముందు మాఘ మాసంలో అమావాస్య ఆదివారం నాడు దిష్టి పూజ కార్య క్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది, ఈ జాతర లో భక్తులు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి రావడం తో పాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు,

## నేడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం : కేటీఆర్

- ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలకు పిలుపు



2 లో..

## బాజిరావు బాబా సప్తాహ ముగింపు వేడుకలకు హాజరై శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



**జైనథ్ వెలుతురు ఫిబ్రవరి 16:** జైనథ్ మండలం ఆకుర్ల గ్రామంలో బాజిరావు బాబా సప్తాహ ముగింపు వేడుకలను ఘనంగా జరిపారు. గత వారం రోజులుగా సప్తాహ ను పురస్కరించుకుని వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాగా ముగింపు సందర్భంగా నిర్వహించిన శోభయాత్రలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు గ్రామస్థులు సాదర స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా గ్రామంలో వేడుకలను ఘనంగా జరపడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కర్ణాకర్ విజయ్ గంగాధర్ శివ గ్రామస్తులు తదితరులున్నారు.



# ఐఏఎస్ అధికారులు ఏసీ గదుల్లోంచి ఫీల్డ్ లోకి రావాలి

- సీఎం రేవంత్ రెడ్డి



### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాల కృష్ణ రాసిన "లైఫ్ ఆఫ్ ఏ కర్మ యోగి "పుస్తకం ఆవిష్కరణ

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16:** సమస్యలను పరిష్కరించడంలో సివిల్ సర్వీస్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే విధంగా సానుకూల దృక్పథం కలిగి ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు సహాయం చేయాలన్న ఆలోచన ఉన్న అధికారులు ప్రజల మనసుల్లో ఎక్కువ కాలం

2 లో..

## చిన్న, మధ్యతరాహా పత్రికల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా రంగసాయి ఎన్నిక




**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 16 :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్మాల్ అండ్ మీడియా అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా కె.రంగసాయి ఎన్నికయ్యారు. ఆదివారం నాడు జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను సంఘ సభ్యులు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడలోని హెూటల్ ఐలాపురంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. ఆహ్లాదకరంగా జరిగిన ఈ

2 లో..

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఫిబ్రవరి 27న పోలింగ్... మార్చి 3న ఓట్ల లెక్కింపు
- నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, వెలుతురు ఫిబ్రవరి 16:** ఏపీలో త్వరలో తూర్పు గోదావరి- పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ

2 లో..

# రాజీవ్ గాంధీ హిందువే కాదు

- ఆయన తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ
- ఫిరోజ్ పూర్వీకులు ముస్లిం సంతతికి చెందిన వారు
- రాజీవ్ గాంధీ భార్య సోనియా ఇటలీ దేశ క్రైస్తవురాలు
- మరి రాహుల్ గాంధీ హిందువు ఎట్లా అవుతారు?
- కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలి
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఇస్తే అందులో 10 శాతం ముస్లింలకు పోతాయి
- ఈ లెక్కన బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగినట్లే
- బీసీలను తగ్గించి మోసం చేసేందుకే కాంగ్రెస్ కులగణన పేరుతో కుట్ర చేస్తోంది
- కాంగ్రెస్ నేతలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 16:** రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వదేశీ మేళా" ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్ దాదాపు రెండు గంటలకుపైగా అక్కడే గడిపారు. ప్రతి స్టాల్ ను సందర్శిస్తూ స్వదేశీ ఉత్పత్తులను తిలకించారు. స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న క్రుషిని అభినందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

ఇయాళ కాంగ్రెస్ నేతల మాట్లాడిన మాటలు టీవీల్లో చూసిన. తండ్రి కులమే కొడుకుకు వర్తిస్తుందని, రాజీవ్ గాంధీ హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా హిందువేనని ఇయాళ కాంగ్రెస్




2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## నేడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం : కేటీఆర్ ం

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16 :**
భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈనెల 17న కేసీఆర్ ( సోమ వారం)జన్మదినాన్ని పురస్కరించుకొని ఎవరికి తోచినవిధంగా ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## ఐఏఎస్ అధికారులు ఏసీ గదుల్లోంచి ఫీల్డ్ లోకి రావాలి




గుర్తుంటారని చెప్పారు. ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం. గోపాలకృష్ణ రాసిన 'లైఫ్ ఆఫ్ ఏ కర్మ యోగి' (Life of a Karma Yogi) పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ"గతంలో ఐఏఎస్ అధికారులు నిత్యం ప్రజల్లో ఉండేవారు. ఆ కారణంగానే రాజకీయ నాయకుల కంటే అధికారులనే ప్రజలు ఎక్కువగా గుర్తుంచుకునే వారు. ముఖ్యంగా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించడం వల్ల సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. కానీ కొందరు కలెక్టర్లు ఏసీ రూములను వదిలి బయటకు వెళ్లడం లేదు. కలెక్టర్లు, ఎస్పీలకు జిల్లా స్థాయిలో గడించే అనుభవమే కీలకమవుతుంది. అధికారుల్లో మార్పు రావలసిన అవసరం ఉంది. నిబద్ధత కలిగిన అధికారులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. రాజకీయ నాయకులు నిర్ణయాలు చేసినప్పుడు వాటిలోని అంశాలను విశ్లేషించి వివరించాల్సిన బాధ్యత సివిల్ సర్వీసెస్ అధికారులదే. బిజినెస్ రూల్స్ వివరించాలి. కొందరు వాటిని విస్మరిస్తున్నారు. అది సమాజానికి మంచిది కాదు. అధికారుల ఆలోచనా విధానాల్లో మార్పు రావాలి. ఎంతో నిబద్ధతతో పనిచేసిన గొప్ప అధికారి శంకరన్ , పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి శేషన్ , దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ లాంటి వారి అనుభవాల నుంచి కొత్తగా సర్వీసులో చేరుతున్న సివిల్ సర్వెంట్స్ ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. ఆరు దశాబ్దాల అనుభవాన్ని ఈ పుస్తకంలో నిక్షిప్తం చేశారు. మనం ఏదైనా కొనొచ్చు. కానీ అనుభవాన్ని కొనలేం. సివిల్ సర్వెంట్స్ అందరికీ గోపాలకృష్ణ పుస్తకం వెలకట్టలేనిది. అందరికీ ఒక దిక్సూచిగా ఉంటుంది. తొలి ప్రధానమంత్రి నెహ్రూ కాలం నుంచి నేటి ప్రధాని మోదీ గారి వరకు అనుభవం కలిగిన గోపాలకృష్ణ క్లోజ్డ్ ఎకానమీ నుంచి ఓపెన్ ఎకానమీ వరకు దేశంలో మార్పులకు ప్రత్యక్ష సాక్షి. భవిష్యత్తును కూడా వారు విజువలైజ్ చేయగలుగుతున్నారు" అని సీఎం వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అసోసియేషన్ వైస్-ప్రెసిడెంట్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు తో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.ం


## రాజీవ్ గాంధీ హిందువే కాదు

నేతలు చెప్పడం విడ్డూరం. అసలు రాజీవ్ గాంధీ హిందువు ఎట్లా అవుతాడు. రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్సీ మతస్థుడు. పర్సియాలోని ముస్లిం సంతతికి చెందిన వాళ్ల పూర్వీకులు ఇండియాకు వచ్చి పార్సీలుగా మారారు. ఫిరోజ్ జహంగీర్ ఖాన్ మతమే రాజీవ్ గాంధీకి వర్తిస్తుంది. కాబట్టి రాజీవ్ గాంధీ అసలు హిందూ కానేకాదు. ముస్లిం మూలాలున్న పార్సీ మతస్తుడు. టెన్ జన్ పథ్ లోని రాహుల్ గాంధీ కుటుంబానికి కులం, మతం, జాతి, దేశం లేదు... కానీ మోదీ పక్కా ఇండియన్. మోదీకి విదేశీయులే సాష్టాంగ నమస్కారం చేస్తున్నారు. విదేశాల్లో ప్రతి భారతీయుడు గర్వంగా ఇండియన్ ఇని కాలర్ ఎగరేసి తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నారు.

బీసీ కుల గణన పేరుతో హిందువులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. ఒక వర్గానికి, మతానికి కొమ్ము కాసేందుకు కాంగ్రెస్ నేతలు బీసీల జనాభా తగ్గించే కుట్ర చేస్తున్నరు. 10 శాతమున్న ముస్లింలను బీసీల్లో కలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి... అందులో 10 శాతం ముస్లింలకే చెందుతాయి. ఈ లెక్కన బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయి. మరి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఇస్తారో సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీరువల్ల బీసీ న్యాయం కంటే అన్యాయం ఎక్కువ జరుగుతోంది.

మహారాష్ట్రలో మాదిరిగా మత మార్పిడులు, లవ్ జిహాదీలపై చట్టం తీసుకురావాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. అట్లాంటి చట్టమే తెలంగాణలోనూ తీసుకురావాలి. అంతే తప్ప ముస్లింలను బీసీ జాబితాలో కలిపి కేంద్రానికి పంపితే... ఆ జాబితాను కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. ఇందులో ఎలాంటి మొహమాటం లేనేలేదు. హిందూ ధర్మ సమాజం కోసం నిరంతరం పనిచేస్తాం. మమ్ముల్ని మతతత్వ వాదులుగా ముద్రవేసే భయపడే ప్రసక్తే లేదు. ఇకనైనా బీసీ జాబితాలో నుండి ముస్లింల జనాభాను తీసేసి కేంద్రానికి పంపిస్తే తప్పనిసరిగా ఆ జాబితా ఆమోదం పొందేలా చేస్తాం...

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్



కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎన్నిక మనకు పరీక్ష వంటిదే... అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలి అని స్పష్టం చేశారు. నేతలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం అందించారని... ప్రజల నమ్మకం నిలబెట్టుకునేందుకు నిత్యం పనిచేస్తున్నామని అన్నారు. వ్యవస్థలను చక్కదిద్ది, పాలనలో స్పష్టమైన మార్పు తెచ్చామని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఇచ్చిన హామీల మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించామని చంద్రబాబు వెల్లడించారు.

# టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఒక్కనాడైనా పోరాటాలు చేశారా?

- **317 జీవోకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే**
- **నిరుద్యోగుల పక్షాల ఉద్యమించింది బీజేపీయే**
- **కమీషన్లు, కుట్రలు తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమిటి?**
- **వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**
- **కరీంనగర్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తలతో సంజయ్ భేటీ**



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 16:**
టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఎన్నడైనా పోరాటాలు చేశారా? 317 జీవోకు వ్యతిరేకంగా ఎన్నడైనా కేసీఆర్ సర్కార్ తో కొట్లాడారా? గ్రూప్ 1 సహా నిరుద్యోగల పక్షాన ఎన్నడైనా జైలుకు వెళ్లారా? మరి కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లేయాలి? టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం కొట్లాడింది, జైలుకు వెళ్లింది, లాఠీదెబ్బలు తిన్న చరిత్ర బీజేపీదే..."అని స్పష్టం చేశారు. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, బండారి గాయత్రి దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలను ఉద్దేశించి బండి సంజయ్ ఏమన్నారంటే.... ప్రజా సమస్యలపై పోరాడితే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అనేక మంది బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పలు కేసులు పెట్టి వేధించింది. అయినా వెనుకాడకుండా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హ్యాట్సాఫ్. ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు బీజేపీ సిద్ధాంతాల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారు. నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. లక్ష్యం కోసం పనిచేసే కార్యకర్తలు బీజేపీ సొంతం. నిరుద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన చరిత్ర బీజేపీదే. వరంగల్, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో పోరాటాలు చేసినం. నల్లగొండ, సిద్దిపేటలో నిరుద్యోగుల పక్షాన పోరాడితే అనేక మంది కాళ్లు చేతులు విరగ్గొట్టారు. లాఠీ దెబ్బలు తిన్నారు. గ్రూప్ 1 ఉద్యోగుల పక్షాన కేంద్ర మంత్రిగా ఉంటూ మద్దతు తెలిపి పోరాటం చేసిన. బీఆర్ఎస్ నేతలు ఆనాడు గ్రూప్ 1 నిరుద్యోగుల మధ్యకు చేరి విధ్వంసం సృష్టించాలని చూశారు. తద్వారా గ్రూప్ 1 అభ్యర్థుల భవిష్యత్ ను నాశనం చేయాలని చూశారు. అందుకే ఆనాడు వాళ్ల కుట్రను తిప్పికొట్టిన. మరి ఏనాడైనా కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ నేతలు తమ స్వార్థం కోసం తప్ప నిరుద్యోగుల పక్షాన ఉద్యమాలు చేసిన చరిత్ర లేదు. కమీషన్ల కోసం పనిచేశారు. ఈరోజు కాంగ్రెస్ నేతలు ప్రతి పనికి సంబంధించి బిల్లుల్లో 14 నుండి 18 శాతం కమీషన్ అడుగుతున్నారు. కమీషన్ ఇవ్వకుండా బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేస్తున్నారు. టీచర్ల కోసం నిరంతరం కొట్టాడింది మనమే. ప్రతినెలా సక్రమంగా టీచర్లకు జీతాలు చెల్లించాలని బీజేపీ పోరాడిన ఫలితంగా నేడు అందరికీ జీతాలు వస్తున్నాయి. 317 జీవో కోసం కొట్లాడింది బీజేపీ. నేను 317 జీవోను సవరించాలని కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో దీక్ష చేస్తుంటే... నా ఆఫీస్ గేట్లను గ్యాస్ కట్టర్లతో పోలీసులు కత్తిరించి కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. నా ఆఫీస్ ను జేసీబీతో కూల్చాలని నాటి సీపీకి కేసీఆర్ వార్నింగ్ ఇచ్చారు. అయినా మేం భయపడకుండా పోరాడినం. ఇప్పుడున్న టీచర్ల సంఘాలేవీ ముందుకు రాలేదు. ఒక్క తపస్ తప్ప. టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వ మెడలు వంచిన చరిత్ర బీజేపీదే. ఇప్పుడు కాంగ్రెస్ పక్షాన టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులెన్నడైనా ఒక్క పోరాటమైనా చేశారా? కుల గుణన పేరుతో బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ, ముస్లింలను బీసీల్లో కలుపుతుంటే పోరాడుతున్నది కూడా బీజేపీయే. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించి బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నా.



# చిన్న, మధ్యతరహా పత్రికల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా రంగసాయి ఎన్నిక



(మొదటి పేజీ తరువాయి..)
కార్యక్రమంలో రాష్ట్ర నూతన అధ్యక్షునిగా పత్రికారంగ భీష్మునిగా పేరుగాంచిన 'కె.రంగసాయి'ని మరోసారి అధ్యక్షులుగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆయన దాదాపు 54 సంవత్సరాలుగా పత్రికారంగంలో తన సేవలను అందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆయన పేరు తెలియని జర్నలిస్టులు లేరంటే అతిశయోక్తి కాదేమో..? అటువంటి సుధీర్ఘ చరిత్రకలిగిన 'రంగసాయి'ని మరోసారి తమ అధ్యక్షునిగా సభ్యుల హర్షధ్వానాల మధ్య ఎన్నుకున్నారు. 'రంగసాయి'కి మరోసారి అధ్యక్ష బాధ్యతలు నిర్వహించే ఆసక్తి లేకపోయినా...సభ్యుల కోరిక మేర, ప్రస్తుతం చిన్న, మధ్యతరహా పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా ఆయనే మరోసారి అధ్యక్షునిగా ఉండాలని అసోషియేషన్ సభ్యుల ఏకగ్రీవంగా తీర్మానించడంతో ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టక తప్పనిసరైంది. ఆయనతో పాటు రాష్ట్ర కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**యువతకు ప్రోత్సాహం..!**

రాష్ట్ర అధ్యక్షునిగా కె.రంగసాయి ఎన్నికైనా మిగతా కార్యవర్గాన్ని యువకులతో నింపేశారు. అసోషియేషన్ ప్రధాన కార్యదర్శిగా యువకుడ్కెన గోపీనాధ్‌రావు (చ్కెతన్యవారధి-విశాఖపట్నం) ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అనిల్‌కుమార్‌రెడ్డి (అనంతభూమి-అనంతపురం), వై.సురేష్‌బాబు (న్యూస్ రీడర్ - విజయవాడ), కె.పరుశురాం (నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్-విశాఖపట్నం)ను, జాయింట్ సెక్రటరీలుగా పి.శ్రీనివాసరావు (సత్యాగ్రహం - గుంటూరు), జి.రఘురాములు (విచక్షణ - కర్నూలు), టి.ప్రేమ్‌నాథ్ (వి.న్యూస్ డ్కెలీ - మచిలీపట్నం)ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా డి.వి.రమణ (గోపీకృష్ణ-ఏలూరు) ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎస్.గౌరీ మహేష్ (విశాఖ టుడే డ్కెలీ - విశాఖపట్నం), డి.చాంద్ భాషా (జీవనధార్ - నంద్యాల), ఎం.మునికృష్ణయ్య (యువదర్శిణి డ్కెలీ-తిరుపతి), పి.హుస్సేన్ ఖాన్ (రాజధాని వార్తలు-అమరావతి), బి.ప్రసాద్ (చ్కెతన్యభూమి-విశాఖపట్నం), ఎం.జగదీష్ (మహానగర్ డ్కెలీ- విజయవాడ), ఎ.సుబ్బారావు (ఉదయాక్షరం-ఒంగోలు), గోపాలవర్మ (రాయల సమాజ్ డ్కెలీ-విజయనగరం)లను ఎన్నుకున్నారు.

**అసోషియేషన్ బాధ్యతలు యువతకు..!**

కాగా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన కె.రంగసాయి మాట్లాడుతూ అసోషియేషన్ బాధ్యతను యువతకు అప్పగిస్తానని, తాను వెనుక ఉండి మార్గదర్శనం చేస్తానని..పత్రిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కూడా అసోషియేషన్ చాలా సమస్యలను పరిష్కరించిందని పేర్కొన్నారు. కొందరు తనపైనా అసోషియేషన్‌పైనా ఆధారాలు లేని విమర్శలు చేస్తున్నారని, వారి విమర్శలకు అర్థం లేదన్నారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు పత్రికా రంగంలో ఉన్నానని, ఎవరి వద్ద చేయి చాచలేదని, కొన్ని వందల మందిని అక్రిటిడేషన్ కమిటీల్లో, ఇతర కమిటీల్లో వేశానని, వారి వద్ద కనీసం 'టీ' కూడా తాగలేదని, ఇంత నిబద్దత ఉన్న తనపై కావాలని ఆరోపణలు, విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆయన అన్నారు. తనపై సిఎంఓలో ఫిర్యాదు చేశారని, అయితే..ఆ ఫిర్యాదుతోనే తన పని అయిపోయిందని ప్రచారం చేస్తున్నారని, వార్తలు రాసుకున్నారని, దీని గురించి తానేమీ చింతించడం లేదని, అయితే అప్పుడేమి జరిగిందో..అప్పుడున్న సమాచారశాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్లకు తెలుసునని, వాస్తవాలు వాళ్లకు తెలుసు కనుక, వీళ్లు చేసిన పిచ్చి ఆరోపణలను వారు నమ్మడం లేదన్నారు. సంఘాలు పెట్టుకోవడంలో తప్పులేదని, కానీ...ఇతరులపై బురదచల్లడం మంచి పద్దతి కాదని ఆయన అన్నారు. తమ సొసైటీ ద్వారానే చిన్నపత్రికలకు 'అక్రిడిటేషన్ కమిటీల్లో స్థానం దక్కిందని, తరువాత ప్రెస్ అకాడమీలోనూ, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీల్లోనూ, శాసనసభా కమిటీల్లోనూ స్థానం దొరికిందని, ఇదంతా...చిన్న, మధ్య తరహా పత్రికల సొసైటీ వల్లే సాధ్యమైందని, ఇప్పుడు కొత్తగా వచ్చిన వారు ఏదోదే మాట్లాడుతున్నారని, విశ్వసనీయత లేని వ్యక్తులు మాట్లాడేదానికి విలువలేదని ఆయన అన్నారు. కొందరు తమ వల్లే పత్రికలు ప్రకటనలు వచ్చాయని చెప్పుకుంటున్నారని, కానీ అది వాస్తవం కాదని, తాము ప్రకటనలు రావడానికి చేయాల్సినదంతా చేశామని, కొందరి వలే ఫొటోలు తీసుకుని ప్రచారం చేసుకోలేదని, తాము అలా ఎప్పటికీ చేయమని, చిల్లరచేష్టల వల్ల ఉపయోగం లేదన్నారు. చిన్న,మధ్యతరహా పత్రిక హక్కులు కాపాడడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఎంపానెల్‌మెంట్ విషయంపై ఇప్పటికే సమాచారశాఖ డ్కెరెక్టర్‌తో పలుసార్లు చర్చించామని, ఆయన ఎంపానెల్‌మెంట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారని, ఎంపానెల్‌మెంట్ కావాల్సినవారు త్వరగా ధరఖాస్తు చేసుకోవాలని, దీని కోసం సొసైటీ నుంచి ఇద్దరు సభ్యులు వారికి సహాయం చేయడానికి నియమిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అసోషియేషన్ పలు తీర్మానాలను ఆమోదించింది.

**అర్హత ఉన్న పత్రికలకు వెంటనే ఎంపానెల్‌మెంట్ చేయాలి**

**కరోనాతో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం చేయాలి.**

**జర్నలిస్టుల అవార్డులను పునరుద్ధరించాలి.**

**ఎంపానెల్‌మెంట్ ఉన్న పత్రికలకు నెలకు మూడు ఫుల్‌పేజీల ప్రకటనలు ఇవ్వాలి**

**జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి**

**వెటరన్ జర్నలిస్టులకు ఫించన్ కల్పించాలి**

**హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి**

సభకు సీనియర్ జర్నలిస్టు వై.సురేష్‌బాబు సభకు అధ్యక్షత వహించారు. జ్యోతిప్రజ్వలన తరువాత 'మాతెలుగుతల్లి'కి గీతాన్ని ఆలపించారు. అనంతరం గత రెండేళ్ల సొసైటీ ప్రగతిని, గతంలో చేసిన కార్యక్రమాలను అప్పటి కార్యదర్శి శ్రీనివాస్ సభ్యులకు వివరించారు. అనంతరం సొసైటీ కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా కె.సుబ్బారావు వ్యవహరించారు. పారదర్శకంగా జరిగిన ఎన్నికల్లో సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది.

## నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీల కులం ఏమిటో తెలవాలంటే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టండి.

- జాజుల లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 16:**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ కన్వర్టెడ్ బీసీ అని కాంగ్రెస్ వారు అంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీది ఏ కులమో చెప్పాలని బిజెపి వారు అంటున్నారని ఈ రెండు పార్టీ వాళ్లు ఒకరికి ఒకరు సవాల్ విసిరుకోవడం ఆపేసి నిజంగా దేశ ప్రజలకు వాస్తవాలు తెలవాలంటే కేంద్ర ప్రభుత్వం తక్షణమే అధికారికంగా దేశవ్యాప్తంగా కులగణన చేపడితే మోడీ,రాహుల్ గాంధీల కూలమెంతో అధికారికంగా తెలుస్తుందని నిజంగా బిజెపి పార్టీకి రాహుల్ గాంధీ కులం ఏమిటో తెలుసుకోవాలంటే ఈ పని చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. నిజంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బీసీలపై నిజంగా ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, శేఖర్, నక్క నాగరాజు.

## తుర్కయంజాల్ గ్రామ గౌడ సంఘం నూతన కమిటీ అధక్షులుగా గౌని రాజుగౌడ్



**తుర్కయంజాల్ వెలుతురు ఫిబ్రవరి 16:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ తుర్కయంజాల్ గ్రామ గౌడ సంఘం నూతన అధక్షులుగా గౌని రాజుగౌడ్, ఉపఅధ్యక్షులు గా దాసుగారి రాజుగౌడ్, కార్యదర్శిగా పలుసా శ్రవణ్ కుమార్ గౌడ్, డైరెక్టర్ లు గా దేశాగౌని భాగ్యమ్మ మరియు సుంకరి రజిత గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

## నూతన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:**
ఆదివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని మెల్కోటే పార్క్ లో నూతనంగా ఓపెన్ జిమ్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసి తమ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ మెల్కొటి పార్క్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూషణ్ రావు మరియు సీనియర్ సిటిజన్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 16:**
హయత్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం నాడు ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ,మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అమ్మ వారి ఆశీర్వాదం తో పాటు వారి అయ్యవార్ల ఆశీస్సులు ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప ,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్ ఇతర నాయకులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు,

# రంగారెడ్డి జిల్లాలో చనిపోయిన కోళ్ల కలకలం

### బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ప్రజల ఆందోళన

### ఇబ్రహీం పట్నం మండలంలో ఎక్కడ పడితే అక్కడ చనిపోయిన కోళ్ల బస్తాలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16:**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం శివారు ప్రాంతాల్లో చని పోయిన పడియున్న కోళ్ల ను బస్తాలకు బస్తాలను చనీ పోయిన కోళ్లను పడివేసుతున్నారు, దీంతో నగర వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు, అయితే నగరానికి నీటి సరఫరా అవుతున్న నీటి పారుదల కాలువల్లో లో చనీ పోయిన కోళ్లను వేయడం ద్వారా ఏలాంటి అనర్థాలు చోటు చేసుకుంటాయని అన్న చర్చ జరుగుతుంది, అంతే కాకుండా చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో వరుసగా జరుగుతున్న ఫారం కోళ్ల మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే, అయితే అధికారులు ఇక్కడ మృతి చెందిన కోళ్లను ల్యాబ్ టెస్ట్ లకు తరలించారు, టెస్ట్ చేసిన కోళ్ల పై వచ్చే సమాచారం అనంతరమే కోళ్ల ఫారంలో ఉన్న వాటిని అమ్మకాలను చేయాలన్నారు, అప్పటి వరకు కోళ్లను విక్రయించరాదని అధికారులు ఆదేశాలు జారీచేశారు, అలాగే ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండలం పరిధిలోని పలు చోట్ల రోడ్డు పక్కన సచ్చిన కోళ్ల ఫారాల కోళ్లను ముటాలు, ముటాలు గా పడవేసి సంఘటనలు జరుగుతున్నాయి, బర్డ్ ఫ్లూ లేక ఇతర వ్యాధుల కారణంగా చనిపోయిన కోళ్ల ను బహిరంగంగా పడవేయడం ద్వారా అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా





ఉండాలని అధికారులు సూచిస్తున్నారు, అలాగే ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అలాగే



కోళ్ల ఫారం వారు సచ్చిన కోళ్లను ఎక్కడ పడితే అక్కడ పడివేయ కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి అలా చేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను కోరుతున్నారు, ముఖ్యంగా ప్రజలు కోళ్ల ఫారంల వద్ద నిఘా పెట్టాలని సూచిస్తున్నారు, ఇది ఇలా ఉండగా కోళ్ల బర్డ్ ఫ్లూ కారణంగా ప్రజలు చికెన్ తినడం మానేశారు, దీంతో ఆదివారం నాడు మాంసం దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరారు, దీంతో మాంసం వ్యాపారులకు డిమాండ్ పెరగడంతో మాంసం వ్యాపారులు కొద్దిగా క్యాష్ ను చేసుకుంటున్నారు, ఇది ఇలా ఉంటే రాష్ట్రంలో ఎక్కడ అయిన ఫారం హౌస్ కోళ్ళ చనిపోతే ప్రజలు గానీ ఫారమ్ కోళ్ళ వ్యాపారులు వెంటనే 9100797300 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు,

# విద్యార్థినీలు ఆత్మరక్షణకు కరాటే శిక్షణ తీసుకోవాలి

- హయత్ నగర్ సీఐ పల్స నాగరాజు గౌడ్
- హయత్ నగర్ సామ నగర్ లో జరిగిన రంగారెడ్డి జిల్లా టైగర్స్ కుంపు
  - కరాటే జిల్లా స్థాయి పోటీలు

**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 16:**



రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో ఆదివారం నాడు సామనగర్ గౌతమి స్కూల్ గ్రౌండ్ లో టైగర్స్ కుంగ్ ఫు జిల్లాస్థాయి బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి 70 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బెల్టులు మరియు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హయత్ నగర్ సిఐ పల్స నాగరాజు గౌడ్ ,టైగర్స్ కుంగ్ ఫు రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ మామిడాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, ఈ సందర్భంగా సీఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిల పైన జరుగుతున్న అత్యాచార , లైంగిక దాడులను ఎదురుకోనేందుకు ప్రతి ఒక్క విద్యార్థినీ చదువుతోపాటు కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ వంటి విద్యలు నేర్చుకోవాలని సూచించారు,ప్రతి విద్యార్థి నిత్యం ఏదో ఒక



సమయంలో వ్యాయామం చేయడం వలన మంచి ఆరోగ్యం



మరియు శరీర దృఢత్వం క్రమశిక్షణ ఆత్మరక్షణ ఏకాగ్రత మంచి మేధస్సు కలిగి ఉంటారని సీఐ నాగరాజు గౌడ్ తెలిపారు,అలాగే ఈ కరాటే సర్టిఫికెట్ ద్వారా ఉన్నత చదువులకు స్పోర్ట్స్ కోటాలో జాబ్స్ సాధించడానికి ఉపయోగపడుతాయని సీఐ నాగరాజు గౌడ్ తెలిపారు, అదేవిధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు చేతులతో మట్టి పెంకాలను టైల్స్ పలగొట్టడం చాతి మీద బండ పగలగొట్టడం లాంటి విద్యలను చేయడం ద్వారా విద్యార్థిని తల్లి తండ్రులను ఎంతగానో అక్కర్శించాయి,ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బెల్ట్స్ మరియు సర్టిఫికెట్స్



మెమోంట్స్ ఇచ్చారు,టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ రాష్ట్ర సెక్రటరీ మాస్టర్ ఎం శ్రీనివాస్ ,కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ తో సహా ఈ కార్యక్రమంలో ఇన్స్ స్పెక్టర్ జి శ్రీకర్,బాలాజీ,హేమ విద్యార్థిని తలితండ్రులు తదితరులు పాల్గొన్నారు,

# అధైర్య పడొద్దు అండగా మేము ఉంటాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 16**
పేద ప్రజలను కంటికి రెప్పల చూసుకునే రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేటకు చెందిన కల్లెం ధర్మలీల తండ్రి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని స్వయంగా వారి ఇంటికి వెళ్లి ,వారి తండ్రిని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. అనంతరం వారి కుటుంబసభ్యులతో మాట్లాడి.. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తాము అండగా ఉంటానని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మరియు పున్న జగన్మోహన్ పట్టణ అధ్యక్షులు జమీర్, పిట్ట వెంకట్ రెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి, గుత్త నర్సి రెడ్డి, వనం చంద్రశేఖర్, రామిని రమేశ్, పృథ్వీ రాజ్, జెల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.





# హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ మిస్సింగ్ కేసు

**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 16 :**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళానగర్ కు చెందిన ఓ మహిళ మిస్సింగ్ సంఘటన కేసు నమోదు అయింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శారద అనే మహిళ అంబర్ పేట్ కళానగర్ లో తన కుటుంబం తో కలిసి నివాసం ఉంటోంది,శారద భర్త నిత్యం మద్యం సేవించి ఇంటికి వచ్చి తన ను వేధించేవాడు ఈ క్రమంలోనే ఆమె తన బిడ్డ ను తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది ,ఈ విషయమే శారద తండ్రి పోలీసులకు తన కూతురు మిస్సింగ్ విషయం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు,

## సంపాదకీయం..

# ఉక్రెయిన్ పోరు ముగిసేనా !

అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ బుధవారం నాడు రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో గంటన్నరపాటు ఫోన్లో చర్చలు జరిపారు. ఉక్రెయిన్ పోరును ముగించేందుకు సంప్రదింపులు ప్రారంభించేందుకు ఇద్దరూ అంగీకరించారు. ఇద్దరు నేతలూ సౌదీ అరేబియాలో భేటీ అయ్యే ముందు ఇరు దేశాల ప్రతినిధి వర్గాలు చర్చలు జరుపుతాయి. ఇదీ బుధ, గురువారాల నాటి వార్తల సారం. మరోవైపున అంతకు ముందు రోజు ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ ఏమన్నాడు! ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ గురించి చర్చలు కుదరవు. మా భూభాగాలను తిరిగి ఇస్తే దానికి బదులుగా మేము ఆక్రమించుకున్న కురుస్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగిస్తాం అన్నాడు. ససేమిరా అది కుదిరేది కాదని రష్యా స్పష్టం చేసింది. ఏ సంప్రదింపుల్లో అయినా ఐరోపా, ఉక్రెయిన్‌కు భాగస్వామ్యం ఉండాల్సిందే. ఉక్రెయిన్ భద్రతకు గట్టి హామీ కావాలంటూ బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీతో సహా ఏడు నాటో కూటమి దేశాలు ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశాయి. ఇదీ తాజా పరిస్థితి. అనేక చిక్కుముడులు వున్నందున దీన్నుంచి ఎలా ముందుకు పోయేదీ తెరమీద చూడాల్సిందే తప్ప ఊహించి చెప్పలేము.తాను అధికారానికి వచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే ఉక్రెయిన్ పోరును ముగిస్తా అని ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే అది అంత తేలిక కాదని, ఒక వేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడుతుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తరువాత తీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది. ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు. ఇప్పుడు కనీసం ఐదు శాతం ఉండాలని చెబుతున్నాడు. అమెరికా 3.4 శాతం, బ్రిటన్ 2.3, రష్యాకు దగ్గరగా ఉన్న పోలాండ్, బాల్టిక్ దేశాలు నాలుగు శాతానికి అటూ ఇటూగా ఖర్చు చేస్తున్నాయి. ఇదంతా రష్యాను బూచిగా చూపుతున్న ఫలితమే. ప్రతిదాన్నీ డాలర్లలో కొలుచుకొనే ట్రంప్‌కు ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తే అమెరికన్లకు నష్టమే తప్ప లాభం ఉండదు. అందువలన పుతిన్‌తో చర్చలు జరిపినా నిజంగా పరిష్కారానికి ట్రంప్ ముందుకు వెళతాడా అన్నది సందేహమే. ఇజ్రాయిల్-హమాస్ మధ్య కుదిరిన ఒప్పందానికి విఘాతం కలిగించే విధంగా గాజా ప్రాంతం నుంచి పాలస్తీనియన్లు ఈజిప్టు, జోర్డాన్ వెళ్లి ఆ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని ట్రంప్ కోరటం చూస్తున్నదే. ఒక వైపు 2014కు ముందు ఉన్న స్థితి గురించి ఉక్రెయిన్ పట్టుబడితే అది వాస్తవికతకు దూరం అని, కొన్ని ప్రాంతాలను వదులుకోక తప్పదనే సందేశాన్ని అమెరికా ఇస్తున్నది. మరోవైపు విలువైన ఖనిజ సంపదలున్న ప్రాంతాలను తమకు అప్పగిస్తే ఉక్రెయిన్‌కు సాయం చేస్తామని కూడా అది బేరం పెట్టింది. దీనికి ఐరోపాలోని ధనిక దేశాలు అంగీకరిస్తాయా అంటే లేదు అని వేరే చెప్పనవసరం లేదు. చర్చలు జరపాలన్న ట్రంప్ ప్రతిపాదనను రష్యా వ్యతిరేకించదు. చర్చలు, పరిష్కారం తన ఎజెండా ప్రకారం జరగాలని అది కోరుకుంటున్నది. నాటోను తమ దిశగా విస్తరించకూడదు. ఉక్రెయిన్‌కు చోటు కల్పించకూడదన్న హామీ కావాలని అది తొలి నుంచీ డిమాండ్ చేస్తున్నది. దానికి తిరస్కరించిన కారణంగానే గతంలో తనలో భాగంగా ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో ఉక్రెయిన్ నుంచి విలీనం చేసుకున్నది. తూర్పు, దక్షిణ ప్రాంతాలలో తలెత్తిన వేర్పాటువాదానికి మద్దతు ఇచ్చి ఇప్పటి వరకు దాదాపు 20 శాతం ప్రాంతాన్ని తమ అదుపులోకి తెచ్చుకుంది. దానితో పోలిస్తే జెలెన్స్కీ చెబుతున్న కురుస్క ప్రాంతాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరమే లేదు. దాన్నుంచి అది వెనక్కు తగ్గటం తప్ప తురుపు ముక్కగా వాడే పరిస్థితిలో లేదు. ట్రంప్, అతని అధికార గణం ఆలోచన ప్రకారం నాటోలో ఉక్రెయిన్ చేరకూడదు. నిజంగా అదే జరితే జెలెన్స్కీ రాజకీయంగా ఆత్మహత్యకు పాల్పడినట్లే. చర్చలు జరిగి ఒప్పందం అంటూ కుదిరితే అది కేవలం సైనిక చర్య నిలుపుదలకే పరిమితం అయితే ఐరోపా దేశాల పరువు పోవటం ఖాయం. ఈ మాత్రం దానికి మూడేళ్లు ఎందుకు ప్రతిఘటించినట్లు అని జనం కూడా ప్రశ్నిస్తారు. ఇంతకాలం జెలెన్స్కీ సేనలు రష్యన్లను ఎదుర్కొంటున్నా యంటే అవి ఇచ్చిన ఆయుధాలు, మద్దతే కారణం. ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార సమస్యలో అమెరికా-ఐరోపా దేశాల మధ్య మిత్ర వైరుధ్యం ఉన్నట్లు ఏడు దేశాల ప్రకటన సూచిస్తున్నది. పుతిన్‌తో చర్చల తరువాత జెలెన్స్కీ కూడా ట్రంప్‌తో మాట్లాడినప్పటికీ వివరంగా చర్చ జరిగినట్లు మాత్రమే చెప్పాడు తప్ప ఉత్సాహం కనపడలేదు. ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటు న్నారు. శాంతి చేకూరాలని కోరుకోవటమే కాదు, దానికి చిత్తశుద్ధితో చేతులు కలపటం కూడా ముఖ్యమే.



## సాధారణంగా ఓ గూడ్స్ రైలుకు 25 లేదా మహా అయితే 50 బోగీలు ఉంటాయి. కానీ ఇక్కడ ఈ రైలుకు ఉన్నది ఏకంగా 295 బోగీలు..

### ఈ భారీ అనకొండ ఏ ప్రాంతం నుంచి ఎక్కడి వరకు వెళ్తుందో ఇప్పుడు తెలుసుకుందామా..

ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌గా భారతీయ రైల్వే పేరుగాంచింది. ప్రతీ రోజూ సుమారు 4 కోట్ల మంది ప్రయాణీకులను తమ గమ్యస్థానాలకు చేరుస్తోంది ఇండియన్ రైల్వే. ప్రపంచంలోనే అతి ఎత్తైన వంతెనపై.. అలాగే ప్రకృతి మధ్యలో నుంచి వెళ్లే రైళ్లు ఉన్నాయి. ఈ కోవలోనే భారతదేశంలో అత్యంత పొడవైన రైలు గురించి ఇప్పుడు తెలుసుకుందామా.. సాధారణంగా ఓ గూడ్స్ రైలుకు 25.. లేదా మహా అయితే 50 బోగీలు ఉంటాయి. కానీ ఇక్కడ ఈ రైలుకు ఉన్నది ఏకంగా 295 బోగీలు.. ఈ భారీ అనకొండను లాగేందుకు 6 ఇంజిన్‌లు పని చేస్తాయి. ఇంతకీ అదేంటంటే..

సూపర్ వాసుకి.. ఈ కార్గో రైలు పొడవు సుమారు 3.5 కిలోమీటర్లు. ఈ రైలుకు 15-20 కాదు ఏకంగా 295 కోచ్‌లు ఉన్నాయి. ఇక ఆ కోచ్‌లను లాగేందుకు 6 లోకోమోటివ్ ఇంజిన్లు పని చేస్తాయి. ఇంకా చెప్పాలంటే.. ఈ రైలు ఏ స్టేషన్ నుంచైనా దాటాలంటే.. దాదాపుగా గంట సమయం పడుతుంది. ఈ సూపర్ వాసుకి ట్రైన్ ద్వారా దేశంలోని వివిధ గనుల నుంచి సేకరించిన బొగ్గు పెద్ద విద్యుత్ ప్లాంట్లకు రవాణా చేయబడుతుంది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా నుంచి నాగ్‌పూర్‌లోని రాజ్‌నంద్‌గావ్ వరకు సుమారు 27 వేల టన్నుల బొగ్గును తీసుకెళ్తుంది.

ఈ రెండు నగరాల మధ్య ఉన్న దూరాన్ని సూపర్ వాసుకి ట్రైన్ దాదాపు 11.20 గంటల్లో కవర్ చేస్తుంది. శివుడి మెడలోని వాసుకి సర్పం పేరును ఈ రైలుకు పెట్టారు. వాసుకిని పాముల రాజుగా పిలుస్తారు. దేవతలు, రాక్షసుల మధ్య సాగరాన్ని మథించడానికి తాడుకు బదులుగా వాసుకిని ఉపయోగించారు. ఈ పొడవైన రైలు కూడా కదులుతున్నప్పుడు, అచ్చం వాసుకి పాములా కనిపిస్తుందట.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 16**

మూడు దశాబ్దాల కాలం నుండి సుదీర్ఘంగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ అన్న ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టులో రాష్ట్రాలవారీగా వర్గీకరణ చేసుకోవచ్చని, తీర్పు ఇచ్చిన వెనువెంటనే అసెంబ్లీలో వర్గీకరణ చేపడతామని చెప్పి, ఆరు నెలలు తిరగకముందే అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి 30 సంవత్సరాల మాదిగ మాదిగ ఉప కులాలకు పెద్దన్నగా నిలిచి ఆదుకున్నందుకు గాను ఇంద్రపాలనగరంలో, అంబేద్కర్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మందకృష్ణ మాదిగ అన్న కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సొసైటీ అధ్యక్షులు నల్ల శంకరయ్య. ప్రధాన కార్యదర్శి మంటి మల్లేశం. ఆధ్వర్యంలో అంబేద్కర్ కి పూలమాల వేసి పాలాభిషేకం చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివగల ముత్యాలు, నల్ల శంకరయ్య, పుట్టల రాములు, పుట్టల ముత్యాలు,పుట్టల మల్లయ్య, మంటి బిక్షమయ్య,నల్ల శ్రీరాములు, నల్ల యాదయ్య మంటి లింగస్వామి, నల్ల పరుశురాములు, నల్ల మల్లేశం నల్ల భాస్కర్,పుట్టల నరేష్ నల్ల రమేష్, బట్టు విజయకుమార్, శివగల జ్ఞానేశ్వర్, నల్ల మణి తేజ, రుద్రాల విక్కిమంటి మహేష్, మంటి శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- పులి సర్వోత్తమ్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 16**

పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నకిరేకల్ ఎన్నికల ఇంచార్జ్ సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ,నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఓటర్స్ ఇంటికి వెళ్లి వారిని కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు పులి సర్వోత్తమ్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. పులి సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయ సమస్యలపై వారు పోరాటం చేయడం జరుగుతుంది. అని అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి వారు కృషి చేస్తారని, కావున మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి రెడ్డి, స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య, దావునూరి వెంకటేష్, బట్టే రమేష్, మల్లికార్జున్ చారి, ముగ్గు నరసింహ, అంశాల అనిల్ కుమార్, బెల్లి లింగస్వామి, రేపాక లింగస్వామి, దావునూరి అజయ్, వీరమల్ల ప్రవీణ్ కుమార్, మచ్చ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 2009-2010బ్యాచ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 16**

2009-10 సంవత్సరానికి సంబంధించిన విజ్ఞాన వర్ధిని హై స్కూల్ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఈరోజు జిఎంఆర్ గార్డెన్ లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ గురువులతో కలుసుకొని వారి యొక్క అనుభూతిని అనుభవాలను వారి గురువులతో, పంచుకొని సంతోషంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో గురువులు గోటూరి సురేష్ ,బేథోజు సత్తయ్య ,ముబోషీర్, స్వామి,రామ చెంద్రం, కృష్ణ మరియు విద్యార్థులు ఆవుల.శ్రీధర్ , అక్కేనపల్లి.పూర్ణ చందర్ ,వైద్యం సాయి,ఎర్ర రాజు,శనకొండ మల్లికర్జున్, శివకు మార్ ,సురేష్ కైరంకొండ సాయి,రాజు, మహేష్, ప్రకాష్, బెల్లి మృత్యుంజయ, అజయ్,ప్రవీణ్,బుర్రి సతీష్, బండ. సోనీ, రేవతి,బైరు గీత,హేమలత మిగితా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు


## సంస్థాన్ కు ప్రజలకు ఉచిత వైద్య అంబులెన్సు ఏర్పాటు చేసిన ఉప్పల

**వెలుతురు, సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 16:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు వైద్య అత్యవసర ఉచిత అంబులెన్స్ సదుపాయం కల్పించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు,నారాయణపురం గ్రామానికి చెందిన ఉప్పల లింగస్వామి ఈ సౌకర్యం కల్పించడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు, గ్రామంలోని ప్రజలకు 24 గంటల అంబులెన్స్ సౌకర్యం కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ల 9949222450, 9908636549, 9603563660 లను కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి తెలిపారు,



## వైభవంగా గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 16**

మందమర్రి మండలం బోక్కలగుట్ట గ్రామంలో గాంధారి మైసమ్మ జాతర వైభవంగా జరిగింది. ఆదివాసీ నాయక్ పోడ్ వంశస్థులు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలిచి మొక్కులు అప్పజెప్పారు. మూడు రోజులు సాగే జాతర చివరి రోజు కావడంతో మూడు రాష్ట్రాల నుండి భక్తులు తరలి వచ్చారు. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దలని వారు కోరారు. అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ, ఆరోగ్యశాఖ, మున్సిపల్ సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో ప్రథమ విజేత డోర్నకల్ జట్టు

### రెండో బహుమతి విజేత హుజురాబాద్ జట్టు




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 16**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏఎంసీ గ్రౌండ్ లో ఆదివారం రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ సోనీ బేకరీ శేఖర్ నిర్వహించారు. ఆర్గనైజర్లుగా మల్లిపెల్లి శివ, మల్లెపేల్లి పాండు, కోచ్ రవి, మేనేజర్ రవి, వర్మ ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు రాష్ట్రస్థాయి నుండి 12 జట్లు పోటీలలో పాల్గొన్నాయి. ప్రీ ఫైనల్ పోటీలలో హుజురాబాద్ జట్టు, బెల్లంపల్లి జట్టు తలపడగా పోటాపోటీగా ఒక్కగోల్ తో బెల్లంపల్లి జట్టుపై హుజురాబాద్ ఫైనల్ కు చేరుకుంది. ఫైనల్ కు హుజురాబాద్ జట్టు డోర్నకల్ జట్టు చేరుకొని పోటాపోటీగా ఫుట్ బాల్ ఆడుతూ హుజురాబాద్ జట్టుపై డోర్నకల్ జట్టు ప్రధమ బహుమతి అందుకుంది. రెండో బహుమతిగా హుజురాబాద్ నిలిచింది. సీనియర్ ఫుట్ బాల్ కోచ్, కామెంట్రీ గా మల్లెపెల్లి జితేందర్ రాష్ట్రస్థాయి జట్లకు పలు సూచనలు ఇస్తూ టోర్నమెంట్ను సజావుగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి జట్లు జితేందర్ ను అభినందించారు.




# బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే... గ్రాడ్యుయేట్, టీచర్స్ సమస్యల పరిష్కారం

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పిలుపు




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 16**

ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగజ్ నగర్ రూరల్ , కౌటల, చింతల మనేపల్లి మండలాల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య ను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. సమావేశానికి మండల అధ్యక్షులు పుల్ల అశోక్, విజయ్ కుమార్, దొకె రాము ఆధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మాజీ ఎంపిపి తిరుపతి గౌడ్, కృష్ణ, నానాజీ, లచయ్య, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కి వందేళ్లు

- వందేళ్ల స్ఫూర్తి తో కార్మిక రాజ్య స్థాపనకై పోరాడుదాం.
- కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 16:**

నర్సయ్య భవన్ లో జోగుల మల్లయ్య అధ్యక్షత న నిర్వహించిన సిపిఐ మంచిర్యాల నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథిగా కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ.... భారత కమ్యూనిస్టు పార్టీ- సిపిఐ 1925 లో కాన్పూర్ లో ఆవిర్భవించింది. సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా శతజయంతి ఉత్సవాల్ని నిర్వహిస్తుంది. బ్రిటి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్రానికై స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ పనిచేసింది. దున్నేవానికి భూమి ఉండాలని పేద ప్రజల అభ్యున్నతికై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించింది. కార్మిక వర్గ ఉద్యమాలకు సీపీఐ కేంద్ర బిందువు. ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన అనేకమంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేసి కామ్రేడ్ పి నర్సయ్య కార్మిక వర్గం కోసం ప్రాణాలర్పించారు. ప్రజా ఉద్యమాలు ఊపిరిగా పనిచేస్తూ ముందుకు సాగుతుంది అధికారం కోసం ఏనాడు వెంపర్లాడలేదు నిరంతరం ప్రజల అభ్యున్నతికి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షపాతిగా సిపిఐ పనిచేస్తుంది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటే కార్పొరేట్ ల వికాసం మాత్రమే కొనసాగుతుంది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటే పేద ప్రజల వికాసం కాకుండా కార్పొరేట్ కంపెనీల వికాసం మాత్రమే దేశంలో కొనసాగుతుంది అని విమర్శించారు. దేశంలో సమానత్వం ఉండకూడదని రాజ్యాంగ మౌలిక సూత్రాలు మార్చాలని బిజెపి విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగ సవరణ చేయడానికి ఏమాత్రం వెనకాడడం లేదు దేశ ప్రజలందరూ సమానత్వంలో ఉండకూడదని బిజెపి ప్రజల మధ్యల అంతరాలు సృష్టిస్తుంది. మతాల మధ్య కులాల మధ్య చిచ్చు రేపుతుంది. సంపద సృష్టికర్తలు కార్మికులు అయితే ఆ కార్మికులు హక్కులు లేకుండా చేసింది బిజెపి ప్రభుత్వం రైతు చట్టాలు మార్చి రైతులకు హక్కులు లేకుండా చేసింది బిజెపి ప్రభుత్వం. బడా వ్యాపార వర్గాల కోసం మాత్రమే బిజెపి పని చేస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. కార్మికుల వేతనాలు పెంచారు, రైతుల బాధలు చూడరు కానీ బడా వ్యాపారులకు ఆదాని లాంటి వారికి లక్షల కోట్లు బ్యాంకు రుణమాఫీలు చేసింది అంటే ఈ ప్రభుత్వం ప్రజల పక్షమా బడా వ్యాపారుల పక్షమా అర్థమవుతుంది. ఈ దేశంలో మతాల మధ్య కులాల మధ్య చిచ్చుపెట్టే మత తత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని కోరారు.

ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సీతారామయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, SCWU అధ్యక్షులు. రామడుగు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకురి నగేష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిర్యాల రాజేశ్వర్ రావు, ముస్కే సమ్మయ్య, ఎస్.కే. బాజీ సైద, NIFW మహిళ సంఘం జిల్లా కార్యదర్శి రేగుంట చేంద్రఖల, కొట్టే కిషన్ రావు, మేదరి దేవవరం, కుంచాల శంకరయ్య, దేవి పోచన్న, తోకల సరస్వతి లు తదితరులు పాల్గొన్నారు.

# జన జాతరను తలపించిన స్వదేశీ మేళా...

- ముగింపు రోజున భారీ ఎత్తున ప్రజల రాకతో కిటకిటలాడిన స్వదేశీ మేళా స్టాళ్లు....
- స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఆరు రోజులు కొనసాగిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్....
- ఆకట్టుకున్న సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన....



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 16:**

స్వదేశీ సంస్థలు , వస్తు ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో గత ఆరు రోజులుగా నిర్వహించిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ నెల 11 వ తేదిన ఉద్యోగ మహెూత్సవ్ జాబ్ మేళాతో , దాదాపు 210 స్వదేశీ వస్తు ప్రదర్శన స్టాల్స్ తో స్వదేశీ మేళా వైభవంగా ప్రారంభమైంది. ప్రతి రోజు ప్రముఖుల తో వివిధ అంశాలతో సెమినార్ ప్రోగ్రాం లు , సాయంత్రం వేళ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించి అందర్నీ అకట్టుకున్నాయి. ఆదివారం ముగింపు రోజున జరిగిన సెమినార్ ప్రోగ్రాం కు కాలమ్నిస్ట్, ప్రోమినెంట్ అథార్ భాస్కర్ యోగి , ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వేంకట్ రెడ్డి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు..1991 లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగ రన్ మంచ్ దేశ సామాజిక , సాంస్కృతిక , ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో , స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్స హం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని కొనియాడారు. స్వదేశీ బావజా లవ్యాప్తి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా స్వదేశీ జగరన్ మంచ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మన సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం స్వదేశీ జాగరణ మంచ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు .



